తాగునీటికి తిప్పలు

- బిందెలతో బావుల వద్దకు
- నీటికోసం మణికంటగూడెం వాసుల అవస్థలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు


ఖాళీ బిందెలతో మహిళలు

జనగామ రూరల్: మండలంలోని ఎర్రగొల్లపహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని మణికంఠగూడెంలో ప్రజలు ఏడాది నుంచి మిషన్ భగీరథ తాగు నీరు రాక తీవ్ర అవస్థలు పడుతున్నారు. గూడెంలో 20 కుటుంబాలు ఉన్నాయి. మిషన్‌భగీరథ నీరు వస్తుందని చేతి పంపును కూడా తొలగించారు. కానీ ప్రస్తుతం భగీరథ నీరు రావడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో బావుల వద్దకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

వృద్ధుల అవస్థలు..

మణికంఠగూడెంలో బోరుబావులు దూరంగా ఉండడంతో వృద్ధులు నీటిని తెచ్చుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇతరుపై ఆదారపడుతున్నారు. పొలం గట్లపై నడవలేక కింద పడి గాయల పాలవుతున్నారు.

నిరుపయోగంగా స్టాటిక్‌ట్యాంక్

గ్రామంలోని స్టాటిక్ ట్యాంక్‌ను నీటితో నింపకపోవడంతో నిరుపయోగంగా ఉంటోంది. ట్యాంక్‌లో నీరు నింపేందుకు బోరు ఉన్నా కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుందని మోటార్ ఫీజ్‌లు తీసేసి పనిచేయకుండా చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో విద్యుత్ పోల్స్, సీసీ, బీటీ రోడ్లు కూడా లేవు, తక్షణం గ్రామాన్ని అధికారులు సందర్శించి తాగునీటి, గ్రామంలో నెలకొన్న సమస్యను పరిష్కరిచాలని గ్రామస్తులు కోరుతున్నారు.


తొలగించిన చేతిపంపు

వ్యవసాయ బావుల నుంచి తెచ్చుకుంటున్నాం..



గూడెంలో మిషన భగీరథ నీరు రాక ఏడాది కావస్తోంది. ఎవరి వ్యవసాయ బావి నుంచి వారే నీరు తెచ్చుకుంటున్నాం. బావులు దూరంగా ఉండడంతో చంటిపిల్లలతో వెళ్లి తెచ్చుకోవాలంటే ఇబ్బందిగా ఉంది. అధికారులు నీటి సమస్యను పరిష్కరించాలి.

\- వేల్పుల దేవిక, మణికంఠ గూడెం

కోడళ్లు తెస్తేనే నీరు..



ఊరిలో మిషన్ భగీరథ నీరు రాకపోవవడం చుట్టు పక్కల వారి సాయంతో తెప్పించుకుంటున్నా. ఉన్న బోరు బావి పనిచేయకపోవడంతో కోడళ్లు బాటిళ్లతో నీరు తెచ్చి ఇస్తేనే తాగుతున్నాను. అధికారులు వచ్చినప్పుడు తాగునీటి సమస్య తీర్చమని ప్రాధేయపడుతున్నాం. త్వరగా నీటి సమస్య తీర్చాలి.

\- మణికంఠ పార్వతమ్మ, స్థానికురాలు

న్యూట్రిషన్ కిట్ల అందజేత


న్యూట్రిషన్ కిట్లు అందజేస్తున్న వైద్యాధికారులు

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఎస్పీ, ఎన్‌సీడీ పీఓ డాక్టర్ సుధీర్ ఆధ్వర్యంలో మండల వైద్యాధికారులు కమల్‌హాసన్, రవితేజ ఆరుగురు గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారు వివరించారు. డాక్టర్ కిషోర్, బికునాయక్, ఝాన్సి, సులోచన, విష్ణువర్ధన్‌రెడ్డి, పాండారి, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

'రానున్నది డబుల్ ఇంజన్ సర్కార్'


మాట్లాడుతున్న ధరావత్ రాజు

నర్మెట: తెలంగాణలో రానున్నది డబుల్ ఇంజన్ సర్కార్ అని బీజేపీ మండల అధ్యక్షుడు ధరావత్ రాజు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువకుల బలిదానాలతోనే తెలంగాణ సిద్ధించిందని, వారి ఆశయాల సాధనకు అడుగులు వేయడం మన బాధ్యతగా గుర్తించాలన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు, ఉపాధి ఉద్యోగాలే ఎజెండా అంటూ గద్దెనెక్కిన కేసీఆర్ ప్రభుత్వం ఉపాధి, ఉద్యోగాలను తుంగలో తొక్కి తెలంగాణ యువతను రోడ్డుపాలు చేశారన్నారు. ప్రజలు ఆలోచించి బీజేపీని గెలిపించాలని, ఆదిశగా ప్రతీకార్యకర్త ప్రజల్లోకి వెళ్లి మోదీ సర్కారు చేసున్న అభివృద్ధి పనులను ఇంటింటికి తెలుపాలని అన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి సాక్యం అనిల్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు శాతెల్లి రాజు, మండల ఉపాధ్యక్షుడు జహంగీర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పోలు రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు జంగిటి నాగేశ్వర్, స్పోర్ట్స్ కన్వీనర్ సంపత్, దళిత మోర్చా అధ్యక్షుడు బిచ్చాల కొంరెల్లి, సోషల్ మీడియా కన్వీనర్ మోహన్ పాషా, శ్రీనివాస్ అవినాష్, రంజిత్, బూత్‌ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కడియంను కలిసిన తాటికొండ దళితులు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండకు చెందిన దళితులు రాజకీయ పార్టీలకు అతీతంగా వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మారపాక రాములు ఆధ్వర్యంలో హనుమకొండలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ రాములు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎస్సీలంతా ప్రధానంగా మాదిగలు, మాదిగ ఉపకులాలంతా బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి వెంటే ఉన్నారన్నారు. దళితులంతా కడియం వెంటే ఉన్నామని, నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌లో ఎలాంటి గ్రూపులు లేవని, కడియం శ్రీహరిని లక్ష ఓట్ల మెజార్టీ సాధించే దిశగా మాదిగలంతా ఐక్యంగా, కంకణబద్ధులై పనిచేస్తామన్నారు. కడియంను కలిసిన వారిలో మారపాక రేణుక, ఎల్లస్వామి, ప్రభుదాసు, మల్లయ్య, రాంచందర్, జోజి, యాదగిరి, సంపత్, సమ్మయ్య, బాబు, రాజయ్య, ఆనందం, అశోక్, ఆశీర్వాదం, కృష్ణ, సుధాకర్ శ్రీనాథ్, సందీప్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



పాలకుర్తి టౌన్: పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. గురువారం వల్మిడికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు గంగదేరి మల్లయ్య, ఐలయ్య, సైదులు, పిట్టల సైదులు, జలగం సోమయ్య, ఆంజనేయులు, జిలుకర రవితోపాటు 15 మంది కార్యకర్తలు ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నీరటి చంద్రయ్య, సోమనారాయణ, మాజీ సర్పంచ్ రాములు, తెలంగాణ ఉద్యమకారుడు ఎల్లయ్య, రాజు, నరేందర్‌రెడ్డి, మల్లేష్, దేవేదందర్, శ్రీను పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం..



దేవరుప్పుల: బీఆర్‌ఎస్‌తోపాటు మంత్రి దయాకర్‌రావుకు తోడ్పాటు అందించిన బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని రామచంద్రాపురంలో కైరిక వీరాస్వామి, సీతారాంపురంలో మారోజు వెంకటమ్మ, దేవరుప్పులలో చింత వెంకటయ్యల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దయాకర్, రవి, నాయకులు పల్ల సుందర్ రామిరెడ్డి, బస్వ మల్లేషమ్, వీరారెడ్డి వృక్కోధర్‌రెడ్డి, ఏల సోమసుందర్, మనోహర్‌రావు, రమేష్‌రెడ్డి, మైస్సారావు, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాలు



జఫర్‌గఢ్: మండల కేంద్రంలో అర్యవైశ్య సంఘం హాల్‌లో మహిళలు బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. ఐదో రోజు కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్యవైశ్య మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా సంఘం హాల్‌కు వచ్చి ఆట పాటలతో సంబురాలు చేసుకున్నారు. మండల అర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేవూరి రమేష్, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె సోమన్న, అంచూరి యుగేందర్, బోనగిరి శ్రవణ్‌కుమార్, కమల, శ్రావ్య, రమ, సమత, మాధవి, అనిత, ఉమా, వాణి, శ్వేత, అనిత, సరళ, పద్మ, మమత అంబిక, కవిత తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక గదులను అపరిశుభ్రంగా మారిస్తే చర్యలు

చిల్పూరు: శ్మశానవాటికలోని గదులను ఎవరైనా అపరిశుభ్రంగా మారిస్తే గ్రామ పంచాయతీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి హైమావతి, కారోబార్ గూడూరు భాస్కర్ అన్నారు. మండలంలోని రాజవరం సమీపంలో నిర్మించిన శ్మశాన వాటికలోని గదుల తాళాలను కొందరు పగులగొట్టి మేకలను, గొర్రెలను కట్టివేయడంతో అపరిశుభ్రంగా మారాయి. కాగా, గురువారం అందులో ఓ కార్యక్రమ నిర్వహించుకునేందుకు వచ్చిన వారు గదులు అపరిశుభ్రంగా ఉండటాన్ని చూసి సర్పంచ్ తిరుమలకృష్ణమోహన్ రెడ్డి, ఎంపీటీసీ లలితశ్యాంకుమార్‌రెడ్డిలకు ఫొటోలను వాట్సాప్ చేశారు. వెంటనే వారు స్పందించి కార్యదర్శి, కారోబార్‌కు తెలుపగా గదులను శుభ్రం చేయించారు.

పేదల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం


మాట్లాడుతున్న ప్రభుదేవా

చిల్పూరు: గ్రామీణ ప్రాంతాల్లోని పేదల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయమని, అందుకే ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అని జీవ జ్యోతి వెల్ఫేర్ ట్రస్టు చైర్మన్ రాజారపు ప్రభుదేవా తెలిపారు. చిన్నపెండ్యాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్, రాజారపు ప్రతాప్ యువసేన, ప్రభుదేవా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్యశిబిరానికి మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సమ్మయ్య గౌడ్ అధ్యక్షత వహించగా జిల్లా ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు ప్రారంభించారు. డాక్టర్ జబహర్ కెన్నెడి వైద్యబృందం పలువురికి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో రాజారపు ప్రతాప్, బత్తుల రాజన్‌బాబు, గడ్డమీది అశోక్, ఇల్లందుల హరిబాబు, రవీందర్‌రెడ్డి, దేవదాసు, తాళ్లపల్లి వెంకటయ్య, చిదురాల అశోక్, డాక్టర్ పేరాల రాజమౌళి, జ్యోతికుమార్, యాదగిరి, ఇల్లందుల విజయ్, శ్యామల రాములు పాల్గొన్నారు.

కడియం గెలుపునకు కృషి చేయాలి


చిల్పూరు: మాట్లాడుతున్న శ్రీధర్‌రావు


జఫర్‌గఢ్: సమావేశంలో పాల్గొన్న నాయకులు

చిల్పూరు: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చిల్పూరుగుట్ట ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంపీపీ బొమ్మిశెట్టి సరితబాలరాజు వేర్వేరుగా పిలుపునిచ్చారు. మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన బూత్ కమిటీల సమావేశంలో వారు పాల్గొని పలు సూచనలు చేశారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, అరూరి ప్రణీత, రాజ్‌కుమార్, కొంగరి రవి, లోడెం రజిత ఉన్నారు.

జఫర్‌గఢ్: బీఆర్‌ఎస్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గెలుపునకు కార్యకర్తలు పాటుపడాలని సింగిల్ విండో చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు కోరారు. మండలంలోని మగ్ధుంతండాలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచ్ బానోత్ లక్ష్మి స్వామినాయక్, వాంకుడోత్ శంకర్‌నాయక్, బానోత్ దేవా పాల్గొన్నారు.

తండాల అభివృద్ధికి కృషి

లింగాలఘణపురం: గతంలో తండాలుగా ఉన్న వాటిని పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధికి పాటు పడింది సీఎం కేసీఆర్ అని జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దేవరకుంటతండాలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో జెడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలో తండా నుంచి కుందారం వరకు బీటీ రోడ్డు వేసుకున్నామని, అదేవిధంగా రాబోయే రోజుల్లో కడియం శ్రీహరిని అధిక మెజార్టీతో గెలిపిస్తే తండా నుంచి నేలపోగుల వరకు బీటీ రోడ్డు వేసుకోవడం జరుగుతుందని అన్నారు. నేలపోగుల సర్పంచ్ గణపతి, కుందారం, కిష్టగూడెం ఉపసర్పంచ్‌లు ఖలీల్, కరుణాకర్‌రెడ్డి, నాయకులు రాంచందర్ పాల్గొన్నారు.

లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపే లక్ష్యం

రఘునాథపల్లి: స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని లక్ష ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా నియోజకవర్గంలోని మాదిగలు, ఉప కులాల నాయకులు అవిశ్రాంతిగా పని చేస్తున్నారని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఎస్సీ విభాగం కోఆర్డినేటర్ మంద రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పలు మండలాలకు చెందిన బీఆర్‌ఎస్ దళిత నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరు తమ మాదిగలు, ఉప కులాల మధ్య చిచ్చుపెడుతున్నారని.. కడియం గెలుపు కోసం పార్టీలోని దళితులంతా సంపూర్ణ మద్దతు ప్రకటించారన్నారు. రమేష్, పరుశరాములు, గంద మాల నర్సింగరావు, నర్సయ్య పాల్గొన్నారు.


లింగాలఘణపురం: మాట్లాడుతున్న వంశీధర్‌రెడ్డి


రఘునాథపల్లి: మాట్లాడుతున్న మంద రమేష్

కాంగ్రెస్‌తోనే పేదల అభ్యున్నతి


స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో సింగపురం ఇందిర

స్టేషన్‌ఘన్‌పూర్: మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతియని, కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఘన్‌పూర్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిర సమక్షంలో బీఆర్‌ఎస్, బీజేపీ తదితర పార్టీల నుంచి వంద మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పాలనపై ప్రజలు విసుగుచెంది ఉన్నారని, ప్రస్తుతం ప్రత్యామ్నాయంగా ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మకు ప్రజలంతా రుణపడి ఉండాలని, రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సుభాష్‌రెడ్డి, యాదవరెడ్డి, జిల్లా, మండల నాయకులు సింగపురం వెంకటయ్య, రాజు, పద్మ, జ్యోతిరెడ్డి, మౌనిక, మహేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్లలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ స్కీంలపై ఆ పార్టీ అధ్యక్షుడు బత్తిని అశోక్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ అభ్యర్థి సింగపురం ఇందిరను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగరాజు, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు నర్సింగ రమేష్, నాయకులు రామలింగం, వెంకటేశ్, నవీన్, మహేందర్, శ్రీనువాసు, గట్టయ్య పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట

రఘునాథపల్లి: పేదల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్ద పీట వేస్తుందని ఎంపీపీ మేకల వరలక్ష్మినరేందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేయనున్న ఆరు గ్యారంటీ స్కీంలపై గురువారం వెల్దిలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, జిల్లా నాయకులు లింగాల జోగారెడ్డి, ఎంపీటీసీలు పేర్నె ఉషారవి, రచ్చ సోమనాథ్, జీడికంటి రాజ్‌కుమార్, మేడిపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పశ్చిమ టికెట్ 'జంగా'కు ఇవ్వాలి



జనగామ: కాంగ్రెస్ కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచి, కార్యకర్తలకు భరోసా ఇచ్చిన జంగా రాఘవరెడ్డికి వరంగల్ పశ్చిమ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్, మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదెపాక రాంచందర్ అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. జంగా నాయకత్వంలో పార్టీ పూర్వ వైభవం దిశగా ముందుకు వెళ్లిందని, మున్సిపల్ ఎన్నికల్లో పదిమంది కౌన్సిలర్లు గెలిచారన్నారు. రెండో జాబితాలో జంగా రాఘవరెడ్డికి పశ్చిమ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఎండీ అన్వర్, చెంచారపు బుచ్చిరెడ్డి, రంగరాజు ప్రవీణ్‌కుమార్, మినుకూరి మహేందర్‌రెడ్డి, మల్లేశం, సీహెచ్.కర్ణాకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, ఎండి.గౌస్, మేకల స్వామి తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రోత్సవాలు

బచ్చన్నపేట: దుర్గామాత దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ఐదో రోజు గురువారం దుర్గామాతకు ఘనంగా పూజలు నిర్వహిచాంచారు. మహిళలు కుంకుమార్చన పూజ నిర్వహించారు. దుర్గా అవతారంలో అమ్మవారిని =అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి మండపం వద్ద అన్నదానం నిర్వహించారు.

దుర్గామాతకు సంస్కార్ యూత్ పూజలు


పూజ చేస్తున్న యువకులు

దేవరుప్పుల: కడవెండిలో సంస్కార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ దేవీ శరవన్నరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం దుర్గామాతకు నిష్ఠతో దీక్షచేపట్టిన యువత ప్రత్యేక పూజ చేసి మొక్కులు చెల్లించుకున్నారు. లగ్గాల ప్రణయ్ , రేషపల్లి భాను, పడకంటి అంజనేయులు, ఉత్తెపు రాజు ,బిట్ల ఉమేష్ ,లగ్గాల పవణ్, కమ్మంపాటి అనిల్ ,పెద్ది సురేష్, కొంగళ్ల దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ కులస్తులను గుర్తించాలి


నూతన కమిటీకి నియామక పత్రాలు అందజేస్తున్న నాయకులు

రఘునాథపల్లి: ముదిరాజ్ కులస్తులను అన్ని రాజకీయ పార్టీలు గుర్తించి సముచిత స్థానం కల్పించాలని సంఘం మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఏఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ముదిరాజ్ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జనాభా ప్రాతిపాదికన ముదిరాజ్‌లకు రాజకీయంగా న్యాయం జరగడం లేదన్నారు. ముదిరాజ్ కులస్తులను విస్మరించే పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామన్నారు. రాజకీయంగా, సామాజికంగా ఎదగాలంటే ముదిరాజ్ కులస్తులంతా ఏకతాటిపై నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

నూతన మండల మహాసభ కమిటీ..

మహాసభలో ముదిరాజ్ మహాసభ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నీల ఆగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గూడెల్లి సురేష్, ప్రధాన కార్యదర్శి మడికంటి మధు, ఉపాధ్యక్షులు మొగిలి బిక్షపతి, పండుగ చందర్, ముప్పిడి రాజు, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, శాగ రాజు, బిక్షపతి, ప్రచార కార్యదర్శి కురాకుల మధు, కోశాధికారి రాంప్రసాద్, డైరెక్టర్లు నీల యాదగిరి, మారబోయిన రవి, కొమురయ్య, దాసరి కృష్ణమూర్తి, తిరుమల్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మహాసభలో జిల్లా యూత్ అధ్యక్షుడు ముప్పిడి మల్లేష్, నాయకులు నీల రాజు, శంకర్, పిట్టల రాజు, నిమ్మల స్వామి, కుమారస్వామి, ఉప్పలయ్య, నిమ్మల స్వామి, గోపాల్, లక్ష్మణ్, చంద్రబాబు, శ్రీను, వెంకన్న, రాంప్రసాద్, మహేష్, యాదగిరి పాల్గొన్నారు.

ఆన్‌లైన్ చెల్లింపులతో ఇబ్బందులకు చెక్


అవగాహన కల్పిస్తున్న విద్యుత్ సిబ్బంది

చిల్పూరు: విద్యుత్ బిల్లులను ఆన్‌లైన్ చెల్లింపులతో వినియోగదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు చెక్ పడనుందని చిల్పూరు ట్రాన్స్‌కో ఏఈ రమేష్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం విద్యుత్ బిల్లులు ఆన్‌లైన్ చెల్లింపులపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని సర్పంచ్ రాజ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రతీ నెల వినియోగ దారులు బిల్లులు చెల్లించేందుకు పడుతున్న ఇబ్బందులను గమనించి ఇంటి నుంచే ఎప్పుడైనా మొబైల్ యాప్, ఆన్‌లైన్ ద్వారా చెల్లించే ఏర్పాటును సంస్థ చేసిందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. బీఆర్‌ఎస్ నాయకులు బొమ్మిశెట్టి బాలరాజు, స్వామి, జేఏఓ వెంకట్‌రెడ్డి, సబ్ ఇంజనీర్ వినీత్ రెడ్డి, ఎల్‌ఐ యాదగిరి, అశోక్, సురేష్ పాల్గొన్నారు.

సేంద్రియ సాగుతో బహుళ ప్రయోజనాలు


లేగదూడలను పంపిణీ చేస్తున్న మహేశ్ అగర్వాల్

కొడకండ్ల: సేంద్రియ వ్యవసాయ సాగుతో రైతులకు బహుళప్రయోజనాలు చేకూరుతాయని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ అన్నారు. గురువారం మండలంలోని నీలిబండ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని రైతులకు లేగదూడలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులను మించిన సంపద లేదని, గోవుల పేడ, మూత్రం ద్వారా సేంద్రియ పద్ధతిలో పంటలు పండించుకోవచ్చని, పెస్టిసైడ్స్ భారం తగ్గడమే కాకుండా భూసారం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య విమలసోమాని, సూపరింటెండెంట్ దుర్గం రోజ, గోశాల కార్యదర్శి రాములునాయక్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దుర్గామాతకు పూజలు

చిల్పూరు: జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలుగా బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందాలని పల్లా యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, పార్టీ జిల్లా నాయకుడు, విగ్రహ దాత కేశిరెడ్డి రాకేష్‌రెడ్డి దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలో కాళీమాత యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు అర్చకులు రవీందర్‌శర్మ వేద మంత్రాల నడుమ పల్లా, కడియం, దయాకర్‌రావు గెలుపొందాలని పూజ నిర్వహించారు.

27న బహిరంగ వేలం

పాలకుర్తి టౌన్: ఈనెల 27న సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో కొబ్బరి కాయలు, పూజాసామగ్రి, తలనీలాలు పోగు చేసుకునే హక్కు కోసం వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న గురువారం ప్రకటలో తెలిపారు. హైదరాబాద్‌లోని దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయంలో సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు ఈనెల 23 నుంచి 26న సాయంత్రం 5 గంటలకు దేవస్థానం కార్యాలయంలో రూ. 1,000 చెల్లించి షెడ్యూల్ పొందాలని కోరారు.

బియ్యం అందజేత

పాలకుర్తి: మండలంలోని ఈరవెన్నులో అన్నెపు ఎల్లయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా, గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్, గోనె అశోక్, పోన్నాల రవి, గోనె మహేందర్, ముస్కు రాము, కూస అనిల్, లొంక సురేష్, దామెర ప్రశాంతి, కోతి హరీష్ ఉన్నారు.

పరామర్శ

బచ్చన్నపేట: పోచన్నపేట బీజేపీ గ్రామ బూత్ కమిటీ కన్వీనర్ బోడ సతీష్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, నాయకులు బంగారు మహేష్, గద్ద రాజు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

దేవరుప్పుల: చౌడూరులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇనుముల సోమయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబానికి ఎన్‌ఆర్‌ఐ డాక్టర్ ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి పక్షాన అల్లం ప్రదీప్‌రెడ్డి ఆర్థిక సాయం అందించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు అనంతోజు రమణాచారి, సీనియర్‌నాయకుడు అనంతోజు రాజయ్య, దొంతూరి సుధాకర్, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఇనుముల నాగరాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.